

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శనివారం | 07 జూన్ 2025

పేజీలు 8


# తనువు చాలిస్తూ ఆరు మంది జీవితాలకు వెలుగు

- అవయవ దానం చేసిన నంద్యాల జిల్లా యువతి
- జిల్లాలో మొట్టమొదటి అవయవ దాత
- ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు



అవయవ దాత సుజాత (ఫైల్ ఫోటో)

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** తాను తనువు చాలిస్తూ 6 మంది జీవితాలకు ఒక యువతి వెలుగును నింపింది. తన దేహంలోని అవయవాలను దానం చేసింది. ఆ యువతికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. జిల్లాలో మొట్టమొదటి అవయవ దాతకు ఘనంగా నివాళులర్పించారు. వివరాల్లోకి వెళ్తే.. నంద్యాల మండలం గుంతనాలకు చెందిన బొప్పా నాగేంద్రగౌడ్ కుమార్తె సుజాత గోస్పాడు మండలం తేళ్ళపూరి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. మూడు రోజుల క్రితం ఆమె రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. నంద్యాలలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్రైన్‌డెడ్‌కు గురయ్యారు. తల్లిదండ్రులు నాగేంద్రగౌడ్, శేషమ్మ, సోదరి, సోదరుడు విజయలక్ష్మి, నాగసునీల్, రవి, తదితరులు సుజాత కోరిక మేరకు అవయవ దానానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. నంద్యాల రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరిని సంప్రదించగా ఆయన మెరుగైన సౌకర్యాల కోసం కర్నూలుకు పంపించారు. శుక్రవారం ఉదయం కర్నూలు రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ కేజీ గోవిందరెడ్డి సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మిగతా 2లో



సుజాతకు నివాళులర్పిస్తున్న మంత్రి తనయుడు ఫయాజ్,ఏఎస్పీ మందా జావలి, జిల్లా అధికారులు

## డిఎస్‌సి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- డిఎస్‌సి పరీక్షకు 88.21శాతం హాజరు
- పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



పరీక్షలు నిర్వహిస్తున్న తీరును పరిశీలిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

**కర్నూలు స్పోర్ట్స్, కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శుక్రవారం నిర్వహించిన మెగా డిఎస్‌సి పరీక్షకు కర్నూలు జిల్లాలో 88.21 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. కర్నూలు జిల్లాలో 8సెంటర్లను ఎంపిక చేయగా ఆదోని, ఎమ్మిగనూరు ఒకటి చొప్పున మిగిలిన ఆరు సెంటర్లు కర్నూలు పట్టణం నందు మరో 9 సెంటర్లను హైదరాబాద్‌లో మొత్తంగా 17సెంటర్లలో అధికారులు పరీక్షలు నిర్వహించారు. మొదటి రోజు పరీక్షకు మొత్తం 1518 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉంది. ఇందులో ఉదయం సెషన్‌లో 762 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 673మంది హాజరు కాగా 89మంది గైర్హాజరయ్యారు.మొదటిసెషన్‌లోమ్యాథ మ్యాటిక్స్ (ఇం.మీ), హిందీ, ఫిజికల్ సైన్స్, తెలుగు పరీక్షలు రాశారు. మధ్యాహ్నం సెషన్‌లో 756మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 666మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాగా90మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్‌లో టిజిటి- మ్యాథమ్యాటిక్స్ (ఇం.మీ),మ్యాథ్స్‌పరీక్షలు రాశారు. మొత్తంగా 179మంది గైర్హాజరుతో 88.21 శాతంగా హాజరయ్యారు. మిగతా 2లో

## త్యాగమయ జీవితం బక్రీద్ సందేశం




- నేడు ఈద్-ఉల్-జుహా (బక్రీద్)
- ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు
- ప్రత్యేక ప్రార్థనలకు ముస్తాబైన ఇద్గాలు

## ప్లంజ్ పూల్ లోతు, విస్తీర్ణంపై శాస్త్రవేత్తలు నివేదిక అందజేస్తారు

- శ్రీశైలం ప్రాజెక్టు ఎస్ఈ శ్రీరామచంద్రమూర్తి
- డ్యాంపై ముగిసిన పూణే శాస్త్రవేత్తల అధ్యాయనం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం డ్యాంపై సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (పూణే)కు చెందిన శాస్త్రవేత్తల అధ్యయనం శుక్రవారం ముగిసింది.గతనాలుగు రోజులుగా వారు శ్రీశైలం డ్యామ్ భద్రతకు సంబంధించి,ప్లంజ్ పూల్ పై బ్యాతమేటిక్ సర్వే నిర్వహించారు.పూణేకు చెందిన శాస్త్రవేత్తలు ఎం.ఎస్.బిస్ట్, అజయ్ డి.సోనావనే,వి.ఎన్.కట్టే, రీసెర్చ్ అసిస్టెంట్ రాకీ బృందం మిగతా 2లో



డ్యామ్ ముందు భాగాన గల ప్లంజ్ పూల్ ఏరియా

## సిఎం చంద్రబాబు నా పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను..



పదవీ బాధ్యతలు చేపడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

- కట్టె కాలేంత వరకు ప్రజలపక్షాన ఉంటా..
- కో..ఆపరేటివ్ బ్యాంకును రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానానికి తీసుకెళ్తా
- రైతులకు సేవ చేసే భాగ్యం దక్కినందుకు ఎంతో సంతోషంగా ఉంది..
- కో..ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్‌గా విష్ణువర్ధన్‌రెడ్డి బాధ్యతలు



మాట్లాడుతున్న చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** సిఎం చంద్రబాబునాయుడు తనపై ఉంచి నమ్మకాన్ని వమ్ము చేయకుండ కర్నూలు కోఆపరేటివ్ బ్యాంకును రాష్ట్రంలో ప్రథమ స్థానానికి చేర్చేందుకు తనవంతు కృషి చేస్తానని కోడుమూరు టిడిపి ఇంచార్జ్, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. కర్నూలు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్‌గా డి విష్ణువర్ధన్ రెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. మిగతా 2లో

# తనువు చాలిస్తూ ఆరు మంది జీవితాలకు వెలుగు

(మొదటి పేజీ తరువాయి)

జీవనదాన్ ట్రస్టు సూచనల మేరకు కిమ్స్ ఆసుపత్రిలో సుజాత దేహం నుంచి రెండు కళ్లు, రెండు కిడ్నీలు, గుండె, రెండు ఊపిరితిత్తులు సేకరించి అవసరమైన 6 మంది జీవితాలలో వెలుగులు నింపారు. అవయవదానం అనంతరం సుజాత పార్థివ దేహాన్ని కర్నూలు నుంచి నంద్యాల బొమ్మలసత్రానికి చేరుకున్న వెంటనే పూల వర్షం కురిపించారు. జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పలు సంఘాల నాయకులు నివాళులర్పించారు. పోలీస్ వాహనాలతో ప్రొటోకాల్ వాహనాలతో ఆమె స్వగ్రామమైన గుంతనాలకు పార్థివ దేహాన్ని చేర్చారు. జిల్లా పంచాయతీ అధికారి శివారెడ్డి, ఆర్డీవో విశ్వనాథ్, ఏఎస్పీ మందా జావలి ఐపీఎస్, మంత్రి కుమారుడు ఫయాజ్, నంద్యాల అర్బన్, రూరల్ తహసీల్దార్లు ప్రియదర్శిని, శ్రీనివాసులు, సీఐ కంబగిరి రాముడు, రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఉస్మాన్‌బాష, నాగేశ్వరరెడ్డి, సోహెల్, హలీమా, విద్యార్థులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. దస్తగిరి పర్ల మాట్లాడుతూ నంద్యాల జిల్లా ప్రసిడెంట్, జిల్లా కలెక్టర్ సహకారంతో జిల్లాలో మొట్టమొదట అవయవ దానం చేసిన సుజాత



నివాళులర్పిస్తున్న వైసీపీ నాయకులు

కు ఘన నివాళులర్పించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అవయవ దానానికి సహకరించిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సుజాత సోదరి విజయ మాట్లాడుతూ అవయవ దానం చేయాలన్న మా కుటుంబ ఆకాంక్షను మా చెల్లి కోరికను రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అవయవదానం చేశామని అన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలని అన్నారు.

# డిఎస్‌సి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

**పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ రంజిత్ బాషా :** కర్నూలు పట్టణంలోని జిల్లా పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పరీక్ష కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ డిఎస్‌సి పరీక్షలను పొరపాట్లకు తావులేకుండ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 6నుంచి 30వ తేదీ వరకు డిఎస్‌సి పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో స్థానిక జి పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడ కల్పించిన వసతులను, పరీక్ష నిర్వహణను, బందోబస్తును పరిశీలించారు. అభ్యర్థులకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండ అన్ని వసతులను కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టంగా బందోబస్తును ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాకు సంబంధించి మొత్తం 17సెంటర్లలో డిఎస్‌సి పరీక్షలు జరుగుతున్నాయని మొత్తం 55,177మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట డిఈఓ శామ్యూల్ పాల్ పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను

(మొదటి పేజీ తరువాయి)



తిక్కారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపిలను పూలమాలతో సన్మానించిన నాయకులు

చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన విష్ణువర్ధన్‌రెడ్డికి టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, ఎంపి బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, తెదేపా నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. అలాగే శాలువా, పుష్పగుచ్చాలతో సత్కరించారు. అనంతరం బ్యాంకు అధికారులు ఆయనకు స్వాగతం పలికి పదవీ బాధ్యతలు అప్పగించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కెడిసిసి బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయంగా ప్రజల పక్షాన నిలబడినందుకే ఎన్నో పదవులు వదులుకోవాల్సి వచ్చిందని, తన కట్టె కాలేంతవరకు ప్రజల పక్షాన ఉంటానని ఆయన అన్నారు. జిల్లాలో కోడుమూరు, కర్నూలు, పాణ్యం నియోజకవర్గాల్లో కోడుమూరు నియోజకవర్గం గుండె లాంటిదని దానిని టిడిపి కైవసం చేసుకోవడం కోసం ఎంతో కృషి చేశానన్నారు. కోడుమూరు నియోజకవర్గంలో కొన్ని అసాంఘిక శక్తులు ఉన్నాయని వాటిని అణచివేస్తే తప్ప నియోజకవర్గం అభివృద్ధి చెందదన్నారు. రైతులకు పూర్తి స్థాయిలో రుణాలు ఇప్పించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు ఎల్లవేళల వారికి తోడుగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి మాజీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, బ్యాంకు సిఈఓ రామాంజనేయులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, విష్ణువర్ధన్‌రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# ఫ్లంజ్ పూల్ లోతు, విస్తీర్ణంపై శాస్త్రవేత్తలు నివేదిక అందజేస్తారు

(మొదటి పేజీ తరువాయి)



శ్రీశైలం డ్యామ్ గేట్లను తాకిన వరద నీరు

డ్యామ్ వద్ద అత్యున్నత లేజర్ సాంకేతిక పరిజ్ఞానం కలిగిన పరికరాలతో నీటిలో ఏర్పడిన గుంతలను పరిశీలన చేశారు. బ్యాటరీ సహాయంతో నడిచే పరికర సామగ్రిని నీటిలోకి వదిలి పెట్టి లేజర్ కిరణాలతో ఫ్లంజ్ పూల్ పరిధిలో గుంతలు ఏ మేరకు ఏర్పడ్డాయో,ఎంతవరకు విస్తరించిందో అనే పలు అంశాలను అధ్యయనం చేసి తద్వారా లోతు, విస్తీర్ణం స్థితిగతులపై నివేదికలు తయారు చేశారు. శాస్త్రవేత్తల సర్వే ముగియటంతో ప్రాజెక్టు ఎస్ఈ శ్రీరామ చంద్రమూర్తి,ఈఈ వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం శాస్త్రవేత్తలతో చర్చించి వారికి వీడ్కోలు పలికారు. అనంతరం ఎస్ఈ శ్రీరామ చంద్రమూర్తి మాట్లాడుతూ..డ్యామ్ పై పూణేకి చెందిన శాస్త్రవేత్తల అధ్యయనం ముగిసిందన్నారు. డ్యాం భద్రతకు సంబంధించి భవిష్యత్తులో చేపట్టవలసిన పలు అంశాలను నివేదిక రూపంలో వారు సమర్పిస్తారని అన్నారు. ముఖ్యంగా ఫ్లంజ్ పూల్ లోతు,విస్తీర్ణంపై శాస్త్రవేత్తలు చేసిన సర్వేకు సంబంధించి పూణే ల్యాబ్లో పరిశీలించిన అనంతరం నివేదికలు తమకు సమర్పిస్తారని పేర్కొన్నారు. ప్రాజెక్టుల నిర్వహణలో కొన్ని చిన్న చిన్న లోటుపాట్లు సర్వసాధారణమే అన్నారు.

**డ్యామ్ ఫ్లంజ్ పూల్ పై అండర్ వాటర్ వీడియో గ్రాఫీ :** శ్రీశైలం జలాశయం భద్రతకు సంబంధించి భవిష్యత్తు ప్రమాదం దృష్ట్యా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయి. ఈ నేపథ్యంలో ప్రధానంగా ఫ్లంజ్ పూల్ కు సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచించిన అంశాలపై వివిధ విభాగాలకు చెందిన



అండర్ వాటర్ వీడియో గ్రాఫీకి సంబంధించిన సామాగ్రి

నిపుణుల కమిటీల బృందాల సభ్యులు జలాశయంపై వేగవంతంగా సర్వే చేపడుతున్నారు. పూణేకి చెందిన సైంటిస్టుల బృందం అధ్యయనం అనంతరం మరో బృందంతో అండర్ వాటర్ వీడియో గ్రాఫీని చిత్రీకరించనున్నారు. శ్రీశైలం డ్యామ్ ఫ్లంజ్ పూల్ పై అండర్ వాటర్ వీడియో గ్రాఫీ సర్వే చేపట్టనున్నారు. ఈ మేరకు వారు శ్రీశైలం ప్రాజెక్టు కాలనీకి చేరుకున్నారు. గతంలో జలాశయం నుంచి నీటి విడుదల చేసిన సమయంలో డ్యామ్ ముందు బాగాన ఏర్పడిన గొయ్యి (ఫ్లంజ్ పూల్) లోతు, విస్తీర్ణంపై డైయింగ్ నిపుణులు నీటిలోనికి దిగి లోపల పరిస్థితిని వీడియో ద్వారా చిత్రీకరించనున్నారు. నాలుగు రోజులపాటు ఈ సర్వే చేపట్టనున్నట్లు తెలుస్తోంది.



ఎస్ఈ శ్రీరామచంద్రమూర్తి



## త్యాగమయ జీవితం

# బక్రీద్ సందేశం

**ఎమ్మిగనూరు టౌన్,మేజర్‌న్యూస్ :** ముస్లిం లోకం అల్లాహ్ కు మించిన ప్రపంచం లేదని విశ్వసిస్తుంది. ఆయన మాటలను, దూతల ఆదేశాలను శాసనంగా భావించి పాటించేందుకు సిద్ధమవుతుంది. వారి పండుగల్లో బక్రీద్ ఒకటి. త్యాగమయ జీవితమే మానవ జన్మకు సార్థకమన్న అల్లాహ్ ఆదేశాలు పాటించేందుకు ఎంతటి త్యాగానికైనా సిద్ధం కావడమే ఈ పండుగ ఉద్దేశం. మానవాళికి మార్గదర్శకత్వం వహించడానికి దైవం పక్షాన అవతరించిన ప్రవక్తల్లో ఇబ్రహీం ఒకరు. ఐదు వేల సంవత్సరాల క్రితం జన్మించిన ఆయన 'దేవుడే సకల చరాచర సృష్టికి కారకుడని, ఆయన పట్ల భక్తి, శ్రద్ధలు ప్రకటించడం ద్వారా ముక్తిని పొందవచ్చు'నని జాతికి పిలుపునిచ్చారు. అలాగే ఈ పర్వదినం ప్రవక్త ఇబ్రహీం త్యాగనిరతి, సహ నశీలత, రుజు వర్తనలను తెలుపుతుంది. బక్రీద్ పండుగలో ఖుర్బానీకి ప్రాధాన్యత ఉంది. దీని వెనుక విశేషమైన కథనం కూడా ప్రచారంలో ఉంది. హజరత్ ఇబ్రహీం దైవం ఆదేశం మేరకు లేకలేక కలిగిన కన్నబిడ్డను ఖుర్బానీ ఇచ్చేందుకు సిద్ధపడతారు. నాటి ఆయన త్యాగమే నేటి తరాలకు ఆదర్శంగా నిలుస్తోంది. ఈ పండుగ సందర్భంగా ఆ సందేశాన్ని ప్రపంచ వ్యాప్తంగా ముస్లిం లోకం అత్యంత పవిత్రంగా భావిస్తోంది. అల్లాహ్ ఆదేశాన్ని పాటించేందుకు ఎంతటి త్యాగానికైనా సిద్ధం కావాలని ఈ పండుగ ప్రబోధిస్తుంది. బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం నిర్వహించే సామూహిక ప్రార్థనల కోసం మసీదులు, ఈద్గాలలో, మసీదు కమిటీ సభ్యుల ఆధ్వ ర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**బక్రీద్ పండుగ చరిత్ర :**

ఒకరోజు అర్ధరాత్రి గాఢ నిద్రలో ఉన్న ప్రవక్త ఇబ్రాహింకు ఒక కల వచ్చింది. తన కుమారుడిని తానే దేవుడికి బలి ఇవ్వడం వంటి కల ప్రవక్తకు రావడంతో ఆ తర్వాత, ఆయన ఆందోళనలో మునిగిపోయారు. తాను కన్న కలను ప్రవక్త ఇబ్రాహిం తన ప్రియమైన కుమారుడికి చెప్పారు. ఈ విషయాన్ని విన్న ప్రవక్త ఇబ్రాహిం కుమారుడు ప్రవక్త ఇస్మాయిల్ దేవుని నిర్ణయం అలాగే ఉంటే తనను బలి ఇవ్వవలసిందిగా అందుకు పూర్తిగా సమ్మతిస్తున్నాని అన్నారు. ఇలా ప్రవక్త ఇబ్రాహిం కుమారుడు ప్రవక్త ఇస్మాయిల్ చెప్పడం తండ్రికి గుండెలో ఒక బాధను కలిగించింది. ఇబ్రాహిం కుమారుడు ప్రవక్త ఇస్మాయిల్ తండ్రి పరిస్థితిని చూసి దానికి ఒక మార్గాన్ని అనుసరించమని కోరారు. నన్ను నేరుగా పడుకోబెట్టి నరికేస్తే మీ మనస్సు మారిపోతుంది. కాబట్టి నన్ను భూమి వైపు చూస్తూ పడుకోబెట్టి నా తలను నరికి బలి ఇవ్వండి అని చెప్పారు. అందుకు సమ్మతించిన ప్రవక్త ఇంబ్రాహీం కుమారుడు ప్రవక్త ఇస్మాయిల్ ప్రాణాలనే బలి ఇవ్వడానికి సాహసించారు. ఈ సాహసించిన ఆ తండ్రి త్యాగాన్ని ప్రశంసిస్తూ, ఆ నరబలిని అల్లాహ్ ఆపాడు. ఆ రోజు, ఆ సంఘటన జ్ఞాపకార్థం ఒక గొర్రెను బలిచ్చి, దానిని అందరికీ పంచుకుని తినమని దైవవాణి ద్వారా అల్లాహ్ ఆయనకు వినిపించాడు. ఈ కారణం వల్లనే ఖుర్బానీ అనేది బక్రీద్ పండుగలో ఒక ముఖ్యమైన భాగంగా మారింది. రంజాన్ రోజులలో ఉపవాసం ఉండి ఆహారాన్ని పంచుకుంటారు. కానీ బక్రీద్ పండుగలో ఆహారం వలె, గొర్రెలు, ఆవులు, ఒంటెల మాంసాన్ని పంచుకుంటారు. ఒక గొర్రె ఒక మనిషికి సమానంగా పరిగణిస్తారు. అదేవిధంగా ఒంటె, ఆవు 7 ప్రాణాలకు సమానమైనవిగా పరిగణించి ఖుర్బానీ ఇస్తారు. ఇందులో బలి ఇచ్చే గొర్రెలు నల్ల రంగులో ఉండాల్సిన అవసరం లేదు. బలి ఇచ్చే ప్రాణులు ఆరోగ్యంగా, వికలాంగులు కానివిగా ఉండాలి. మనస్సు, స్వచ్ఛత, భక్తి సరిపోతుందని ఆయన తెలిపారు.

# మంత్రాలయంలో బాలికల హాస్టల్ ఏర్పాటు చేయాలి


తహాశీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయంలో బాలికల హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని ఆర్‌ఏవిఎఫ్ జిల్లా కార్యదర్శి ఖాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్‌ఏవిఎఫ్ ఆధ్వర్యం లో బాలికల హాస్టల్‌ను ఏర్పాటు చేయాలంటూ తహాశీల్దార్ రవికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంత్రాలయంలో బాలికల హాస్టల్ లేకపోవడం సిగ్గుచేటన్నారు. బాలికల హాస్టల్ ఏర్పాటు చేయాలంటూ విద్యార్థి సంఘాలు పలు మార్లు ఉధ్యమాలు చేసిన నాయకులుగాని, అధికారులుగాని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రాలయం నియోజకవర్గంలో బాల్య వివాహాలు ఆపాలంటే హాస్టల్లో ఏర్పాటు చేసి అక్షరాస్యత శాతం పెంచాలని కోరారు. అధికారులు స్పందించి హాస్టల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, గౌతమ్, విజయ్, నాయక్, రవీంద్ర నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# 15మంది పేకాటరాయళ్ళు అరెస్ట్

**– 52వేలు నగదు, 6స్కూటర్లు స్వాధీనం**


నగదును స్వాదీనం చేసుకున్న పోలీసులు

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో పేకాట ఆడుతున్న పేకాటరాయళ్ళును అరెస్ట్ చేసినట్లు సిఐ మంజునాథ్ తెలిపారు. శుక్రవారం సిఐ సర్కిల్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దభూంపల్లి గ్రామంలోని కోసిగి అంజినయ్య అనే రైతుపొలంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడం జరిగిందన్నారు. సిఐ ఆదేశాల మేరకు యస్ఐ హనుంతరెడ్డి ఆధ్వర్యంలో దాడులు చేయగా 52వేల నగదు, 6స్కూటర్లుతోపాటు 15మంది పేకాటరాయళ్ళను పట్టుకోవడం జరిగిందన్నారు. బలోని హనుమంతు, మాధవరం చిన్నఉసేని, మాధవరం శివకుమార్, మాధవరం నాగరాజు, చాకలి శివకుమార్, కొట్టాల రమేష్, వడ్డే నరసింహులు, టేక్‌వహబ్, తారాపురం రంగయ్య, మాల చిదానంద, కల్లూరు పద్మయ్య, చాకలి నాగేంద్ర, జింకల మధుసాబ్, ఖాసీం, కాటుగేని వీరేష్ అనే 15మంది పేకాటరాయళ్ళను అరెస్టుచేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్ళు శేక్షావలి, రంగముని, లక్ష్మీనారాయణ, బాలకృష్ణ ఉన్నారు.

# టీబీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి


టీబీ పరీక్ష క్యాంపను ప్రారంభిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సత్యవతి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** టీబీ(క్షయ) వ్యాధి అంటువ్యాధి కావడతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్వి సత్యవతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పుట్టపాశం గ్రామం నందు టీబీ క్యాంప్‌ను డిప్యూటీ డీఎంహెచ్వి సత్యవతి ప్రారంభించారు. అలాగే సచివాలయంలో 60 ఏళ్లు పైబడి బీపీ, సుగర్, ఆయాసం, దగ్గు లక్షణాలు ఉన్న వారికి గళ్ల పరీక్షలు చేశారు. వారి నుంచి తీసిన గళ్లను ల్యాబ్‌కు పరీక్ష నిమిత్తం పంపామని తెలిపారు. ఈ సందర్బంగా సత్యవతి, వైద్యులు కార్తీక్ మాట్లాడుతూ పుట్టపాశం గ్రామంలో అనుమానిత క్షయ వ్యాధి రోగులుగా గుర్తించామని తెలి పారు. ప్రభుత్వం టీబీ ముక్తభారత్ అబియాన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని 100 రోజుల పాటు ప్రతి గ్రామంలోని సచివాలయంలో జరుగుతుందన్నారు. ఆ సచివాలయ పరిధిలోని చేసి వ్యాధి నిర్ధారణ అయితే ఆరోగికి ఆరు నెలలు ఉచితంగా మందులు అందజేస్తారన్నారు. అలాగే పోషకాహారం కోసం ప్రభుత్వం నెలకు రూ. 1000 చెల్లిస్తుందన్నారు. టీబీ(క్షయ) వ్యాధి అంటువ్యాధి కావడంతో రోగుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. అలాగే గ్రామంలో జరుగుతున్న ఫ్రైడే డ్రైనే కార్యక్రమాన్ని ఆమే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టీబీ సూపర్ వైజర్ వేణుగోపాలచారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధిని అడ్డుకుంటున్న ఫారెస్ట్ అధికారులు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండల పరిధిలోని చింతలచెరువు సమీపంలో ఉన్న భైరవ స్వామి దేవాలయంలోని బండ సపట, ప్రాంగణ నిర్మాణ పనులు, దేవాలయ అభివృద్ధిని ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని భైరవ గుండాలనిర్వాహకులు మునయ్య అన్నారు. శుక్రవారం భైరవ గుండాల దేవాలయంలో అన్న సత్రం లో ఉన్న బండ సపట పగిలి శిధిలావస్థకు చేరుకొని, అందులో నుంచి పాములు విష పురుగులు వస్తున్నాడంతో, దాతల సహకారంతో బండ సపట నిర్మాణ పనులను చేపట్టడం జరుగు తుంది. ఈ నిర్మాణ పనులను అటవీ ఫారెస్ట్ అధికారి, ఫారెస్ట్ గార్డు నిర్మాణ పనులు జరగ కుండా అడ్డుకుంటున్నారని ఆయన అన్నారు. ఎంతోమంది నిరాశ్రయులకు, అన్నదానం చేసేందుకు నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని భైరవ గుండాల దేవాలయ కమిటీ సభ్యులు ఫారెస్ట్ అధికారులకు విన్నవించుతున్నప్పటికీ ససేమీరా అంటూ నిర్మాణ పనులు చేపడితే కేసులు బనాయిస్తామని బెదిరిస్తున్నారని వారు అన్నారు. ఉన్న అధికారు లు స్పందించి నిర్మాణ పనులు సజీవంగా జరిగేలా ఆదేశాలు ఇవ్వాలని వేణుగోపాల్ తదితరులు కోరారు.





**శ్రీ చౌడేశ్వరి అమ్మవారికి**

## రూ.5 లక్షల 20 వేల ఆదాయం

**బనగానపల్లె రూరల్ న్యూస్ :** శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో శుక్రవారం నాడు జరిగిన బహిరంగ వేలం పాట దేవాదాయ శాఖ పర్యవేక్షణాధికారి అయిన శ్రీ పి.హరిశ్చంద్ర రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన తలనీలాలు ప్రోగుచేసుకొను హక్కు బహిరంగ వేలం పాట నందు శ్రీ ఎం. పుల్లయ్య గారు 5,20,000/- అక్షరాల ఐదు లక్షల ఇరవై వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఇన్స్పెక్టర్ హరిశ్చంద్ర రెడ్డి, అసిస్టంట్ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారిజి. కామేశ్వరమ్మ, మరియు ఆలయ సిబ్బంది, గ్రామస్తులు,గ్రామ పెద్దలు , భక్తులు పాల్గొన్నారు.


వేలాలు నిర్వహిస్తున్న దృశ్యం

# బైకు అదుపుతప్పి మహిళా మృతి

**మరొక మహిళకు స్వల్ప గాయాలు**



**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :** స్థానిక వెల్దుర్తి పట్టణ సమీపంలోని రామళ్లకోట రోడ్డులో గల నక్కల తిప్ప వద్ద బైక్ అదుపు తప్పి అనంతపురం పట్టణానికి చెందిన మహిళా బైకు నడుపుతున్న ఆటోడ్రైవర్ వైష్ణవి(30) క్రింద పడి తలకు తీవ్ర రక్త గాయమై అక్కడికక్కడే మృతి చెందింది. మరో మహిళ దుర్గకు స్వల్పగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు అనంతపురం పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన వరసకు అక్క చెల్లెల్లయిన దుర్గ, వైష్ణవి హెూండా ఎ 160 సీసీ బైకుపై అనంతపురం నుంచి నంద్యాల జిల్లా,వెలుగోడు మండలం, రేగడ గూడూరులో జరుగుతున్న వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొనేందుకు శుక్రవారం అనంతపురం నుండి బైక్ పైబయలుదేరారు. హైవే 11మీదుగా ప్రయాణించి వయా వెల్దుర్తి,నంద్యాల హైవే మీదుగా వెలుగోడు మండలా నికి చేరుకునే ప్రయత్నంలో వెల్దుర్తి పట్టణానికి అతి సమీపంలో నక్కల తిప్పి వద్ద డౌనల్లో బైక్ అదుపుతప్ప డంతో బైక్ తోపాటు క్రింద పడ్డ వారిలో బైక్ నడుపుతున్న వైష్ణవి అక్కడికక్కడే మృతి చెందింది. దుర్గ పుష్పగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న వెల్దుర్తిపోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని విచారించి మృతదేహాన్ని, క్షతగాత్రురాలిని స్థానిక సీహెచ్ సి ప్రభుత్వ వైద్యశాలకుతరలించారు. వైద్యులు క్షతగాత్రురాలికి చికిత్స అందిస్తుండగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతపురం పట్టణానికి చెందిన రామాంజనేయులు కుమార్తె, మృతురాలు వైష్ణవికి పెళ్లి కాలేదు. అక్క అయిన దుర్గ అనంతపురంకి చెందిన శివ భార్య కాగా. గృహిణిగా జీవిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నగరంలో బ్యానర్లు, పోస్టర్లు తొలగింపు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :**


బ్యానర్లను తొలగిస్తున్న నగరపాలక సిబ్బంది

నగరంలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, నగరపాలక సంస్థ కౌన్సిల్ సంఖ్య 78 తీర్మాణానికి విరుద్దంగా వివిధ ప్రాంతాల్లో అతికించిన పోస్టర్లు, జెండాలు, బ్యానర్లను శుక్రవారం నగరపాలక సిబ్బంది తొలగించారు. గత కొంతకాలంగా నగర సుందరీకరణ పనులను పాడు చేయొద్దని విజ్ఞప్తి చేస్తున్న నగరపాలక సంస్థ తాజాగా మంగళవారం నుండి వాటి తొలగింపునకు శ్రీకారం చుట్టింది.

## కూటమి ప్రభుత్వంలోనే టైలర్ల సమస్యలు పరిష్కారం


మాట్లాడుతున్న జిల్లా టైలర్ల అసోసియేషన్ కార్యదర్శి నజీర్ హమ్మద్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** కూటమీ ప్రభుత్వంలోనే టైలర్ల సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా టైలర్ల అసోసియేషన్ కార్యదర్శి నజీర్ హమ్మద్, నరసింహులు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ టైలర్ల సమస్యలను పరిష్కరించే కార్యక్రమంలో బాగంగా రాష్ట్ర టైలర్ల ఫెడరేషన్‌ను కూటమీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని రాష్ట్ర చైర్మన్‌గా ఆకాశపుస్వామిని నియమించినట్లు వారు తెలిపారు. రాష్ట్ర టైలర్ల ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసి చైర్మన్ ను ప్రకటించడం పట్ల వారు సీఎం చంద్రబాబానాయుడు, డిప్యూటీ సీఎం పవన్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 9వ తేదిన గోనెగండ్లలో జిల్లా టైలర్స్ అసోసియేషన్ సభను జిల్లా అధ్యక్షుడు ఖలీలా బాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గోనెగండ్ల సంఘం నాయకులు కాసీం, ఖాదర్ బాషా, కాసింపటేల్, అల్లాబకాష్ పాల్గొన్నారు.

# మలేరియా నివారణకు చర్యలు


అవగాహన కల్పిస్తున్న జిల్లా మలేరియా అధికారి

**చాగలమర్రి , మేజర్ న్యూస్ :** జిల్లాలో మలేరియా నివారణకు పటిష్ఠ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా మలేరియా అధికారి కామేశ్వర రావు తెలిపారు. మలేరియా నివారణా మాసోత్సవాల సందర్భంగా చాగలమర్రి పట్ణణం లోని కొత్త ఎస్సీ కాలనీలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై నెల నుండి నవం బర్ వరకు వర్షాకాలం కావడంతో మలేరియా వ్యాధి వచ్చే ప్రమాదం ఉందన్నా రు. దోమల నిర్మూలనతో మలేరియా నివారించొచ్చున్నారు. ప్రతి ఒక్కరూ డ్రైడే పాటించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. దోమల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ విభాగం ఇచ్చే సూచనలు, సలహాలను పాటించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ మలేరియా అధికారి విజయ్ రావు,ఆళ్ళగడ్డ సబ్‌యూనిట్ మలేరియాధికారి శివచంద్రారెడ్డి,వైద్యురాలు అంజలి,హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ,సూపర్‌వైజర్ రామలింగారెడ్డి,హెల్త్ అసిస్టెంట్ మనోహర్, ఆరోగ్య, అంగన్‌వాడీ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత

**– జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**


పోలీస్ సిబ్బంది సమస్యలను తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల ఆయా విభాగాలలో విధులు నిర్వహిస్తున్న 13 మంది పోలీస్ సిబ్బంది వారి ట్రాన్స్‌పర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. పోలీస్ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని ఎస్పీ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో సిబ్బంది ఇబ్బందులు పడకుండా వారి సమస్యలను తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చేయటమే లక్ష్యమని అన్నారు. పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేయవచ్చని, సమస్యలతో సతమతమవ్వాల్సిన పని లేదని అని, సమస్యలను తమ దృష్టికి తెస్తే సమస్యలను పరిష్కరించి ప్రశాంతంగా వీరు విధులు నిర్వహించుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మిగిలిపోయిన సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోండి

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆదర్శ పాఠశాలలో మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం జూన్ 10 నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. 6వ తరగతితో పాటు 7, 8, 9, ఇంటర్ మొదటి సంవత్సరంలో మిగిలిపోయిన సీట్ల కోసం ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్ ద్వారా కూడా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. 20వ తేదీలోగా రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలని అన్నారు. 24వ తేదీన ప్రవేశ పరీక్ష, 25వ తేదీన ఎంపికైన విద్యార్థుల జాబితా ప్రదర్శన, 26న ధృవీకరణ పత్రాలు అందజేస్తామని అన్నారు.

# ఉయ్యాలవాడ తహశీల్దార్‌గా సువర్ణదేవి

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** జిల్లాలో తహసీల్దార్ల బదిలీలో భాగంగా ఉయ్యాలవాడ తహశీల్దార్‌గా అవుకు మండలంలో పని చేస్తున్న సువర్ణదేవిని నియమించినట్లు ఉత్తర్వులు అందాయి. ఇక్కడ తహసీల్దార్‌గా పని చేస్తున్న శ్రీనివాసులును కొలిమిగుండ్లకు బదిలీ చేశారు.

# చట్టం తన పని తాను చేసుకుంటూ వెళుతోంది

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్:** దొర్నిపాడు మండలం అర్జునపురం గ్రామంలో గత రెండు రోజుల క్రితం ఒక మహిళపై జరిగిన ఘటన టీడీపీ పార్టీకి ఏమాత్రం సంబంధించిన విషయం కాదని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇది కేవలం ఆయా కుటుంబాలకు సంబంధించిన వ్యక్తిగత విషయమని అన్నారు. ఈ కేసుకు సంబంధించి బాధిత మహిళతో కూడా తాను ఈరోజు మాట్లాడడం జరిగిందని తెలిపారు. ఈ కేసులో నిందితులు తమ పార్టీ వారైనా సరే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తాము డిఎస్పి ని కూడా కోరడం జరిగిందన్నారు. ఈ కేసులో ఇప్పటికే నలుగురు వ్యక్తులు పోలీసుల అదుపులో ఉన్నారని ఆమె అన్నారు.తప్పు చేస్తే సొంత పార్టీ నేతలైన ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే అఖిల ప్రియ అన్నారు.

# మార్కెట్ యార్డుకు వివిధ రకాల పంట ఉత్పత్తులు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** కర్నూలులోని వ్యవసాయ మార్కెట్‌యార్డుకు వివిధ రకాల పంట ఉత్పత్తులు వచ్చాయి. శుక్రవారం వాము క్వింటాలు ధర రూ.19,118లు పలికింది. కందులు క్వింటం రూ.6550లు, మినుములు క్వింటం రూ.6309లు, వేరుశనగకాయలు క్వింటం రూ.5889లకు వ్యాపారులు కొన్నారు. ఆముదం క్వింటం రూ.5719లు, శనగలు క్వింటం రూ.5389లు, కొర్రలు క్వింటం రూ.2542లు పలికింది. రైతులు ఎంతో కష్టపడి పండించిన పంట ఉత్పత్తులకు రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరలను కల్పిస్తుంది.

# ఓటరు నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** ఓటరు నమోదు కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని 18ఏళ్లు నిండిన ప్రతిఒక్కరిని ఓటరుగా నమోదు చేసేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమీషనర్ రవీంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమీషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బిఎల్ఓ ప్రభుత్వం తరుపున ఉంటారని, రాజకీయ పార్టీల తరపున బిఎల్ఏ ద్వారా అర్హులైన వారితో దరఖాస్తు చేయించి ఓటరుగా నమోదు చేయించాలని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా ఎప్పుడైనా ఓటరు నమోదు చేయించుకోవచ్చని తెలియజేశారు. ఆన్‌లైన్ ఓటరు నమోదుకు సంబంధిత ఓటరు ఫోన్ నెంబర్‌కు వన్ టైం పాస్‌వర్డ్ వస్తుందని, దాని ద్వారా ఓటరు నమోదు జరుగుతుందని తెలియజేశారు. ఫాం 6,7,8 నమోదుకు సైతం రాజకీయ పార్టీల ప్రతినిధులు దృష్టి ఉంచుకుని సహకరించాలని కోరారు. ప్రతి నెల ఈ సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన సమ్మర్ ఓరియంటేషన్ క్యాంప్

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి అరుణకుమారి ఆధ్వర్యంలో సమ్మర్ ఓరియంటేషన్ క్యాంపు ముగింపు వేడుకఘనంగాజరిపారు. ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చి చక్కటి పరిజ్ఞానము పెంచుకొని లక్ష్యసాధన దిశగా శ్రమించాలన్నారు. పాల్గొన్న వ్యక్తులు రఘురామయ్య, సివిల్ అధ్యాపకులు గజావలి, సుబ్రహ్మణ్యంలు తమ విలువైన సందేశాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ వేసవి లైబ్రరీ ఓరియంటేషన్ కార్యక్రమంలో తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులను మెమెంటోలు, పతకాలు మరియు బహుమతులతో సత్కరించారు. ఈ సంవత్సరం లైబ్రరీలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ బోధించిన స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్ అర్షియాని


ప్రతిభ చూపిన విద్యార్థులతో గ్రంథాలయాధికారి

వక్తలు లైబ్రేరియన్ అరుణ కుమారి ఘనంగా సత్కరించారు.

# కలుగట్ల గ్రామం సచివాలయం-2 పరిధిలో కిషోరి బాలికల వికాసం



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కలుగొట్ల గ్రామం సచివాలయం 2 పరిధిలోని సిద్దన గట్టు గ్రామంలో శుక్రవారం కిషోర వికాస బాలికల వేసవికాలం ప్రోగ్రాం చేపట్టడం జరిగిందని రామలకోట సెక్టార్ సిడిపిఓ లుక్ తెలిపారు. కిషోర వికాస బాలికలు ధైర్యంగా ఉండాలనీ చిన్న వయసులో పెళ్లి చేయడం వలన చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందనీ కనీసం 18 సంవత్సరాలు వచ్చిన తర్వాతనే పెళ్లి చేయాలి చిన్న వయసులో ఎక్కడైనా పెళ్లి చేస్తే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. కిషోర వికాస బాలికలకు దేశంలో లైంగిక వేధింపుల గురి కాకుండాప్రభుత్వం ఫోక్సో చట్టం అమలులోకి రావడం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరూ ఫోక్సొ చట్టం గురించి తెలుసుకోవాలాన్నారు. ఉన్నత చదువులు చదవడం వలన ప్రతి ఉద్యోగానికి పోటిపడి ఉద్యోగ అవకాశాలు కల్పించుకో వచ్చు స్త్రీలు పురుషులు అనే బేధం లేకుండా పతి పరిశ్రమల్లో స్వయం ఉపాధి కల్పించుకోవచ్చు ప్రతిదాంట్లో సమాన హక్కుగా తెలుసు కోవాలి..కిషోర వికాస బాలికలకు సూపర్వైజర్ శ్రీదేవి తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ లక్ష్మీదేవి, శాంతమ్మ, వెంకటేశ్వరమ్మ, కామేశ్వరమ్మ ,జోశ్నా , కిషోర వికాస బాలికలు మొదలగు వారు పాల్గొన్నారు.

# పర్వతారోహకుడు సురేష్‌కు ఆర్థిక చేయూత

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** మార్గదర్శి–బంగారు కుటుంబం (పి4–పాలసీ) కింద గోనెగండ్ల మండలానికి చెందిన పర్వతారోహకుడు సురేష్‌కి ఆర్సెల్ మిట్టల్ కంపెనీ వారి ద్వారా రూ.4లక్షల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్‌ను జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పి4–పాలసీ కింద రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శి–బంగారు కుటుంబం ద్వారా పేదలను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందులో భాగంగా పర్వతారోహకుడు జి సురేష్ బాబుకు ఆర్సెల్ మిట్టల్ కంపెనీ ద్వారా ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజా మహేంద్రనాథ్, ఆర్సెల్ మిట్టల్ కంపెనీ ప్రతినిధులులక్ష్మీకాంత్,శ్రీధర్,సిపిఓ హిమ ప్రభాకర్‌రాజు పాల్గొన్నారు.


కలెక్టర్‌కు చెక్కును అందచేస్తున్న దృశ్యం

# గ్రామీణ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి


గోనెగండ్ల గ్రామంలో ప్రజలతో మాట్లాడుతున్న సీఐ విజయభాస్కర్

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల గ్రామీణా ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గోనెగండ్ల సీఐ విజయ భాస్కర్ అన్నారు. గోనెగండ్లలో ప్రజలతో పోలీసు చట్టాలు, కోర్టు న్యాయం పట్ల అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. సీఐ మాట్లాడుతూ గ్రామాలలో కొంతమంది ఘర్షణలు లేపేందుకు చూస్తేంటారు వారి మాటలు నమ్మరాదన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతూ ఉంటే వాటిని మా దృష్టికి తీస కురావాలన్ని గ్రామాలస్థులకు సూచించారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు అడ్రస్ గోప్యంగా ఉంచుతామన్నరు. ద్విచక్రవాహనాలలో ప్రయాణించే సమయంలో తప్పక రోడ్డు జా గ్రత్తలను పాటించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ఇటీవల సైబర్ క్రైమ్స్ పెరుగుతున్నాయని వాటి పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రత్యేక క్యాంపులు

**-కంబదహాల్ లో క్షయ (టిబి)నిర్ధారణ క్యాంపు**

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలం కంబదహాల్ గ్రామంలో శుక్రవారం మండల వైద్యా సిబ్బంది క్షయ (టిబి) నిర్ధారణ క్యాంపు నిర్వహించారు.ముందుగా గ్రామంలో క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు.ఈక్యాంపు ద్వారా 104 సిబ్బందిగ్రామ ప్రజలకు ఉచితంగా గళ్ళ పరీక్షలు నిర్వహించారు. అందులో నుండి నిర్ధారణ అయిన60ఏండ్లు పై బడిన వారికీ మందులు ఉచితంగా అందించి ప్రభుత్వం నుండి ఆరు నెలలు పోషణ కోసం నెలకురూ.1000/–అందిచ్చేందుకు కావాల్సిన వైద్య రిపోర్టులు అందించారు.ఈ కార్యక్రమంలో డా,, సునీత, హోమియోపతి వైద్యుడు సాయిప్రసాద్ రెడ్డి,సి.బెళగల్ మండల టిబి డివిజన్ సూపర్వైజర్ నాగ మహేంద్ర,ఎంఎల్‌ఎచ్పి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



క్షయ వ్యాధి పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సూర్య
www.suryaa.com



# వెన్నుపోటు చరిత్ర వైసీపీ దే..ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్:** వైసిపి నాయకులు ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినం పేరిట కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఇది ఎందుకోసం చేశారో అర్థం కావడం లేదని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎవరు ఎవరికి వెన్నుపోటు పొడిచారో కూడా తెలియడం లేదన్నారు. వైసీపీ పార్టీని ప్రజలు ఓడించారన్న బాధతో ఈ వెన్నుపోటు కార్యక్రమం చేశారో వైసీపీ నాయకులు స్పష్టత ఇవ్వాలన్నారు. వైసిపి 2019 లో అధికారంలోకి వచ్చేముందు మద్యపాన నిషేధం చేస్తామని గెలిచి, మద్యం రేట్లు పెంచి ప్రజలకు వెన్నుపోటు పొడిచిన విషయం మీకు ఇంకా గుర్తుకు రాలేదా అంటూ ఆమె ప్రశ్నించారు. అలాగే స్వంత బాబాయ్ వివేకానంద రెడ్డి హత్యకు గురైతే ఆ కుటుంబానికి న్యాయం చేయకుండా వెన్నుపోటు పొడిచింది ఎవరో ప్రజలకు తెలియదా అంటూ ప్రశ్నించారు. అలాగే సొంత చెల్లెలు వైయస్ షర్మిల ఎన్నికలకు ముందు ఆమెను రాష్ట్రమంతా తిప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత చిన్న పదవి కూడా ఇవ్వకుండా చెల్లెలును కూడా వెన్నుపోటు పొడిచింది ఎవరో చెప్పాలన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే వెన్నుపోట్ల చరిత్ర వైసీపీ పార్టీకి మాత్రమే ఉందని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారు. ఈ వెన్నుపోట్లను చూసి తట్టుకోలేకనే ప్రజలు వారికి సరైన బుద్ధి చెప్పి కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యం

**ప్రజల నుండి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే బీవీ**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్‌ను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డిఅన్నారు. శుక్రవారంపట్టణంలో స్థానిక కెమిస్ట్రీ భవనంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. పలు సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ అందిన అర్జీలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు వివరించారు. మూడు మండలాలకు సంబంధించిన భూ సమస్యలు, తాగునీరు, రోడ్లు, రేషన్ కార్డులు, ఇంటి పట్టాలు, కార్పొరేషన్ రుణాలతో పాటు విద్యుత్ సమస్యలపై ప్రజలు అర్జీలు అందించినట్లు తెలిపారు.


నగదు పత్రాన్ని బాధితులకు అందజేస్తున్న ఎమ్మెల్యే బీవీ

**టీడీపీ సభ్యతం బీమా నగదు అందచేత :** ఎమ్మిగనూరు మండలం సొగనూరు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త సపోగు నారాయణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. టీడీపీ సభ్యత్వం బీమా నుండి రూ. 5 లక్షలు ఆ కుటుంబానికి మంజూరయ్యాయి. గురువారం ఆ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి నగదు మంజూరు పత్రాన్ని అందించారు.

# జేఈ అడ్వాన్‌లో 'అనూషా' అదరహో..!!

★చరిత్ర సృష్టించిన జీనియస్ గ్లోబల్ కళాశాల
★అనూషా ఆలిండియా 3,610 ర్యాంకు
★అభినందించిన కళాశాల చైర్మన్ జిజిఆర్


అనూషాను అభినందిస్తున్న చైర్మన్ గంగాదరరెడ్డి

**ఎమ్మిగనూరు,( మేజర్‌న్యూస్ ప్రతినిధి) :** దేశవ్యాప్తంగా ఇటీవల విడుదల అయిన జేఈ అడ్వాన్స్ పలితాల్లో ఎమ్మిగనూరు పట్టణంలోని జీనియస్ గ్లోబల్ జూనియర్ కళాశాల విద్యార్థినీ చరిత్ర సృషించింది.. ఇంత వరకు ఇలాంటి ర్యాంకు ఎమ్మిగనూరులో సాధ్యంకాలేదు. అలాంటిది కళాశాల ఏర్పాటు అయిన రెండేళ్లలో కళాశాల విద్యార్థినీ అనూషా మాదురీ దేశవ్యాప్తంగా 3610వ ర్యాంకు సాదింది అదరహో అనిపించింది. ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన సిక్కం జాన్ సుదీర్‌బాబు (ప్రభుత్వ ఉపాద్యాయులు) ఎమ్మిగనూరు మండలం పెసలదిన్నెలో విధులు చేపడుతున్నారు. ఆరకంటి పరిమళ (ఏరియా వైద్యశాలలో ) నార్సుగా విదులు చేపడుతున్నారు. వీరి కూతురు అనూషా 2024-25 విద్యాసంవత్సరానికి గాను ఎంపిసి విద్యను అభ్యసించి 940 మార్కులు సాదించిన విద్యార్థినీ జే అడ్వాన్‌లో ఎమ్మిగనూరు చరిత్రలో తొలిసారిగా 3,610 ర్యాంకు సాదించింది.. దీంతో కళాశాల చైర్మన్ గంగాదర రెడ్డి , కళాశాల ప్రిన్సిపల్ అనూషాను అభినందించారు. విద్యార్థినీ తల్లిదండ్రులతో పాటు కళాశాల అద్యాపకులు చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు విద్యపట్ల తమ పిల్లల్లో సృజనాత్మకతను గుర్తించి ఉన్నత చదువుల వైపుకు దృష్టిమల్లించేలా చేయ్యాలన్నారు. అలాంటి కుటుంబాల్లో ఇలాంటి ఆనిముత్యాలు పుట్కుస్తారన్నారు. దీంతో సమాజంలో చదువులు చెప్పిన గురువులతో పాటు కుటుంబానికి వారు చదువుకున్న విద్యాలయాలకు మంచి పేరు వస్తుందన్నారు. కళాశాల ఆరంభం అయిన రెండేళ్లకు విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని కళాశాలకు మంచిపేరు తీసుకురావడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. చదువుల కోసం ఎమ్మిగనూరు , మంత్రాలయం ప్రాంతంలో విద్యాసంస్థలు నెలకొల్పుతూ పట్టణ , గ్రామీణ విద్యార్థులను పోత్సహించడమే కర్తవ్యంగా జీనియస్ గ్లోబల్ విద్యాలయాల ముఖ్యమైన సంకల్పంగా దూసుకుపోతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

# కొత్తూరులో శివాలయం పునఃనిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**

నంద్యాల జిల్లా పాణ్యం మండలం ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణం కొరకు ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి శుక్రవారం శంకుస్థాపన (భూమి పూజ) చేశారు. ఆలయ ఈఓ ఎం.రామకృష్ణ ఆధ్వర్యంలో శిథిలావస్తలో గల నాగలింగేశ్వర స్వామి దేవస్థానం పునఃనిర్మాణం నిమిత్తం ప్రభుత్వ సిజిఎఫ్ నిధుల నుంచి రూ. 1.25 కోట్లు మంజూరు కావడంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. మొదటగా ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డికి ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారికి అభిషేకార్చన పూజలు నిర్వహించారు. అనంతరం భూమి పూజ చేసి శిలాపలకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సుబ్బసత్యనారాయణ స్వామి, సురేష్ శర్మ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వర్ రావు, మండల నాయకులు జయరామి రెడ్డి, లాయర్ బాబు, మిలటరీ సుబ్బారెడ్డి, నెరవాడ అమరసింహా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కార్యకర్తలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


శిలాపలకం ఆవిష్కరిస్తున్న దృశ్యం

# జిల్లా వాసులకు ప్రతిష్టాత్మకమైన యోగా భూషణ్ అవార్డులు


అవార్డుకు ఎన్నికైన ముంతాజ్ బేగం, అవినాష్ శెట్టి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** జిల్లాకు చెందిన యోగ గురువులు డాక్టర్ ఎస్ ముంతాజ్ బేగం, రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టిలకు అఖిల భారత యోగ శిక్ష సంఘం జాతీయ అధ్యక్షులు మంగేష్ త్రివేది ఆద్వర్యంలో జాతీయ స్థాయిలో ఆదియోగి యోగ భూషణ్ అవార్డులను ప్రకటించారు. 12 సం॥లకుపైగా రాష్ట్రవ్యాప్తంగా నిర్విరామంగా యోగాలో సేవలందిస్తున్న వారికి ఈ జాతీయ అవార్డు ప్రధానం చేస్తున్నట్లు మంగేష్ త్రివేది తెలిపారు. ఈ సందర్భంగా అవినాష్ శెట్టి, ముంతాజ్ బేగంలు మాట్లాడుతూ అఖిల భారత యోగ శిక్ష మహా సంఘం ఆద్వర్యంలో ఈ నెల 15న ఢిల్లీలో అవార్డు అందుకుంటున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తమను ప్రోత్సహించిన వారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. జిల్లావాసులకు అవార్డు రావడం పట్ల రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, జిల్లా ఒలంపిక్ సంఘం సిఈఓ విజయ్ కుమార్, అధ్యక్ష, కార్యదర్శులు కెఈ జగదీష్ కుమార్, శ్రీనివాసులు, క్రీడా సంఘాల కార్యదర్శులు డాక్టర్ రుద్రారెడ్డి, ఈశ్వర్ నాయుడులు హర్షం వ్యక్తం చేశారు.

# ముగిసిన వేసవి శిక్షణ తరగతులు


విజేతలకు బహుమతులు అందచేసిన గ్రంధాలయాధికారి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కల్లూరు శాఖ గ్రంధాలయంలో వేసవి శిక్షణ తరగతులు శుక్రవారం ముగిశాయి. చివరి రోజు విద్యార్థులకు వ్యాసరచన, వివిధ క్రీడాంశాలలో విజయం సాధించిన వారికి గ్రంధాలయ అధికారి ఈ సంధ్యారాణి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞానానికి నిలయాలు అన్నారు. ప్రతి విద్యార్థి గ్రంధాలయంలో దొరికే పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వయస్సు పైబడిన వారికి బెయిల్ మంజూరయ్యేలా కృషి చేస్తాం

**:- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి**


ఆహారాన్ని పరిశీలిస్తున్న లీలా వెంకట శేషాద్రి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** జైలులో 70ఏళ్ల వయసు పైబడిన ఖైదీలు, అనారోగ్యంతో బాధపడే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని త్వరగా బెయిల్ మంజూరయ్యేలా కృషి చేస్తా మని తెలిపారు. శుక్రవారం జిల్లా పురుషుల కారాగారము, మహిళా కారాగారమును లీలా వెంకట శేషాద్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను తనిఖీ చేసి జైలు ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్‌లో ఒక అడ్వకేట్, ఒక ప్యారా లీగల్ వాలంటీర్ ఉంటారన్నారు. వారు ఖైదీలకు న్యాయ సలహాలు అందిస్తారన్నారు. జైలులో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలన్నారు. ఖైదీలకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. ఖైదీలను కోర్టు వాయిదాలకు కచ్చితంగా హాజరు చేయాలని ఆదేశించారు. అనంతరం ఖైదీలకు అందించే ఆహారాన్ని, రేషన్‌ను వారి ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. జైలు అధికారులు, లాయర్ శివరాం, ఖైదీలు పాల్గొన్నారు.

# బాలికలు ఆరోగ్యంగా ఉండాలి


అవగాహన కల్పిస్తున్న జిల్లా బాలికల సంరక్షణ అధికారి

**చాగలమర్రి , మేజర్ న్యూస్ :** కిషోర బాలికలు ఆరోగ్యంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకో వాలని జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారిణి స్వప్న ప్రియదర్శిని అన్నారు. శుక్రవారం ఎస్సీ కాలనీలోని 3వ అంగన్‌వాడీ కేంద్రం లో కిషోర వికాసం కార్యక్రమం కింద 15 నుంచి 18సంవత్సరాల బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు, పోక్సో చట్టాలపై బాలికలకు అవగాహన కల్పించి వారిలో ఉన్న సందే హాలను తొలగించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ సుశీల, జిఎంఎస్‌కే ప్రసన్న,అంగన్వాడీ వర్కర్లు, ఆశాలు, మహిళలు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :**

బక్రీద్ పండుగ సందర్భంగా మండల పరిధిలోని ముస్లిం సోదరులకు ఎస్ఐ సునీల్ కుమార్ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ బక్రీద్ పండుగ అందరి జీవితాల్లో ఆనందోత్సవాలు నింపాలని, అల్లాహ్ అందరిని ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. మత సామరస్యాలకు అతీతంగా ఎటువంటి అల్లర్లు, అవాంచనీయ సంఘటనలు జరుగకుండ పండుగను నిర్వహించుకోవాలని తెలిపారు. ఏ చిన్న సమస్య ఉన్నా స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# DSC (SGT) MODEL PAPER

40. ఎమ్‌హెచ్‌ఆర్‌డి చివరి మంత్రి మరియు మొదటి విద్యామంత్రి ఎవరు?
1. పియూష్ గోయల్ 2. కపిల్ సిబాల్
3. రమేష్ పోఖిరియల్ 4. జైరాం రమేష్

41. మూల్యాంకనం అనేది అవిరళ ప్రక్రియ అని తెలిపినది?
1. మాధ్యమిక విద్యా కమిషన్
2. ప్రాతిపదికవిద్య
3. కొఠారి కమిషన్
4. ఈశ్వరి బాయ్ పటేల్ కమిటీ

42. యూనిట్, వార్షిక పరీక్షలకు మాత్రమే పరిమితమై ఉండునది?
1. మూల్యాంకనం 2. మదింపు
3. ప్రశ్నావళి 4. మాపనం

43. ఫార్మేటివ్ అసెస్మెంట్ ఎన్ని మార్కులకు నిర్వహించాలి?
1. 60 2. 100
3. 80 4. 50

44. గణితంలో విద్యా ప్రమాణాలు సంఖ్య
1. 10 2. 6 3. 5 4. 4

45. అత్యంత ఎక్కువ విశ్వసనీయత, అత్యల్ప ఆత్మాశ్రయత కలిగిన ప్రశ్నలు
1. విషయతంత్ర 2. వ్యాసరూప
3. మౌఖిక 4. సంక్షిప్త సమాధాన

46. ఉమ్మడి సంబంధం, ఉమ్మడి ధర్మం ఆధారంగా రూపొందించబడే ప్రశ్నలు
1. ప్రశ్నరూపం 2. పురాణ ప్రశ్నలు
3. సంసర్గ ప్రశ్నలు 4. సాదృశ్య ప్రశ్నలు

47. బ్లూ ప్రింట్ నందు ఉండని పట్టిక
1. లక్ష్యాల భారత్వ పట్టిక
2. కఠిన స్థాయి భారత పట్టిక
3. ప్రశ్నకృతి భారత్వ పట్టిక

48. దీర్ఘచతురస్రం : (........) :: చతురస్రం :
ఇది ఏ రకానికి చెందిన ప్రశ్న
1 సంసర్గం 2. సాదృశ్యరూపం
3. వర్గీకరణ రూపం 4. మాస్టర్ లిస్ట్ రూపం

49. ఒక వ్యక్తి తనకు తెలిసిన విషయాలను తెలియని వ్యక్తికి తెలియజేయడం
1. జడ్‌పిడి 2. స్కీమాట
3. అనుగుణ్యత 4. బోధన

50. మూల్యాంకనం ప్రధాన ఉద్దేశ్యం కానిది
1. మార్కులు, ర్యాంకులు
2. జ్ఞాన నిర్మాణం 3. నిజ జీవిత అన్వయం
4. సామర్థ్యాల నిర్ధారణ

51. విజ్ఞానము, అవగాహన, వినియోగము, నైపుణ్యాలను పెంపొందించు ప్రశ్నల రకము.
1. వ్యాస రూప 2. లక్ష్యాత్మక
3. విషయనిష్ఠ 4. లఘు సమాధానము

52. విజ్ఞాన శాస్త్ర బోధన అభ్యసనకు, మదింపునకు శక్తివంతమైన సాధనం
1. ప్రోబ్స్ 2. వర్క్ షీట్స్
3. గ్రాఫిక్స్ 4. రూబ్రిక్స్

53. లక్ష్యాత్మక ప్రశ్నలతో సంబంధం లేనిది
1. ఒక్కమాటలో పూరించే ప్రశ్నలు
2. ఎన్నుకునే ప్రశ్నలు
3. లఘు సమాధాన ప్రశ్నలు
4. సాదృశ్య ప్రశ్నలు

54. విద్యార్థుల జ్ఞాన అవగాహనలను తొందరగా గుర్తించుటకు ఉపయోగపడే పరీక్షలు
1. మౌఖిక పరీక్షలు 2. రాత పరీక్షలు
3. ప్రయోగ పరీక్షలు 4. నియోజనాలు

55. సరి కానిది
1. రూపాత్మక 2. స్థాన నిర్దేశిత
3. సంకలన 4. లోపనిర్ధారణ

56. లోపల నిర్ధారణ పరీక్షలు విద్యార్థుల యొక్క దీనిని తెలుసుకోవటానికి వాడుతారు.
1. సాధనాస్థాయి 2. మూర్తిమత్వము
3. సృజనాత్మకత 4. అభ్యసనా సమస్యలు

57. కోర్సు పూర్తయిన తర్వాత చేసే మూల్యాంకనము
1. లోప నిర్ధారణ 2. రూపన
3. బాహ్య 4. సంగ్రహణాత్మక

58. క్రింది వాటిలో సాధన నికష
1. రేటింగ్ స్కేలు 2. ప్రజ్ఞా పరీక్ష
3. ప్రశ్నావళి 4. చెక్ లిస్ట్

59. నిర్మాణాత్మక మూల్యాంకనమును మొత్తం 100% కేటాయిస్తే ప్రాజెక్టు పనులకు, లఘు పరీక్షకు ఎంత శాతం ఉంటుంది?
1. 20%, 40% 2. 40%, 20%
3. 20%, 20% 4. 10%, 20%

60. అభ్యాసకునికి ప్రాధాన్యత ఉండే మదింపు రకము
1. స్వీయ 2. తోటి పిల్లలతో
3. జట్టు 4. ప్రైవేట్ కావు

61. ఏ చట్టం ప్రకారం మన రాష్ట్రంలో సిసిఇ బాలల




సర్వతోముఖాభివృద్ధి సాధన దిశగా ప్రవేశపెట్టాలని నిర్ణయించారు?
1. ఆర్‌టిఇ 2009
2. ఎపిఎస్‌సిఎఫ్ 2011
3. ఎన్‌సిఎఫ్ 2005
4. ఎన్‌పిఇ 1986

62. సరైన ప్రవచనాన్ని పేర్కొనుము
ఎ. మాపనం మూల్యాంకనము ఒకటి కాదు
బి. కానీ ఒకే ప్రక్రియతో ముడిపడి ఉంటాయి.
సి. మాపనం పరిమాణాత్మకంగా ఉంటుంది.
1. ఎ,సి 2. ఎ,బి
3. ఎ,బి,సి 4. బి,సి

63. ఈ క్రింది వాటిలో మూల్యాంకనము ప్రయోజనం కానిది
1. విద్యార్థుల లక్ష్య సాధనను తెలుసుకొనుట
2. బోధనా లక్ష్యాల ఎంపికకు
3. అభ్యసన కృత్యాల ప్రభావాలను నిర్ధారించు కోవటానికి
4. విద్యా నాణ్యతను తెలుసుకోలేము.

64. సిసిఇ గ్రేడింగ్‌లో సరి కాని జత
1. 51-70 : బి ప్లస్ 2. 71-90 : ఎ
3. 41-60 :బి 4. 91-100 :ఎ ప్లస్

65. మాట్లాడే అలవాట్ల సంక్లిష్ట వ్యవస్థయే భాష అన్నది ఎవరు?
1. బ్లిస్లర్ 2. హాకెట్
3. సైమన్ పాటర్ 4. రామచంద్ర వర్మ

66. భాషా వేత్తల అభిప్రాయం ప్రకారం ప్రస్తుతం ప్రపంచంలో మాట్లాడే భాషల సంఖ్య
1. 5000 2. 7000
3. 2500 4. 200

67. ప్రపంచంలో తొలిగా ఒక భాష ఉండి కాలక్రమంలో అనేక భాషలు అయ్యాయి అని చెప్పే వాదానికి ఏమని పేరు?
1. బహు మూల భాషవాదం
2. ఏకభాషాభాగం
3. ఏకమూల భాషావాదం
4. బహుభాష వాదం

68. అప్రామాణికమైన 'సూరు' అనే పదానికి ప్రామాణిక రూపం ఏది?
1. పాతిక 2. వంద
3. శత 4. ఏదీకాదు

69. ప్రామాణిక భాషగా వ్యవహరించబడిన జిల్లాలు
1. ఉభయగోదావరి జిల్లాలు 2. గుంటూరు
3. కృష్ణా 4. పైవన్నీ

70. పత్రిక, రేడియో మరియు ప్రసార మాధ్యమాలలో వాడే భాష
1. మాండలిక భాష 2. ఆధునిక భాష
3. ప్రామాణిక భాష 4. గ్రాంధిక భాష

71. లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా గ్రంథకర్త ఎవరు?
1. గ్రియర్ సన్ 2. బ్లూమ్ ఫీల్డ్
3. ఛామ్ స్కి 4. క్రిషన్

72. భారతదేశంలోని భాషా కుటుంబాలు ఎన్ని?
1. 5 2. 6 3. 4 4. 3

73. According to NCF 2005, .............. is a focus area of language education.
1. Listening 2. Speaking 3. Reading 4. Writing

74. Curriculum anticipates mainly the
1. Intended activities
2. Intended test items
3. Intended learning outcomes
4. Intended classroom practices.

75. The text book mainly contains the following aspects ..
1. Vocabulary, activities, Teaching learning material.
2. Structures, Vocabulary, Themes
3. Functions, Vocabulary, Teaching Learning Material.
4. Themes, Activities, Vocabulary.

76. The exercise in the textbook should
1. Train the students for examinations
2. Meet the learning needs of the students.
3. Match the previous question papers.
4. Meet the teaching ability of the teacher.

77. Which of the following is tripthong.
1. Peer 2. Layer
3. Now 4. Pair

78. Howmany phonemes exist in English language?
1. 16 2. 32
3. 44 4. 66

79. Evaluation is :
1. Dimensional Process
2. Multi-dimensional Process
3. Multi Process 4. All

80. Any sound with no audible noise prodeced by construction in the vocal tract, is known as :
1. consonant 2. Plosive
3. Vowel 4. Uvular

81. ఈ క్రింది వాటిలో సరైనటువంటి వాక్యాలను గుర్తించండి?
1. పవని నిర్మల ప్రభావతి గారు తూర్పుగోదావరి జిల్లాలో జన్మించారు.
2. అనాథ ఎదలో ముల్లు, స్త్రీ నాగరికత నవ్వుతోంది మొదలైన ఏడు సుప్రసిద్ధ రచనలు చేసారు.
3. మాతృభూమి పాఠ్యభాగం కథానిలయం నుండి గ్రహించబడడం జరిగినది.
4. పవన్ నిర్మల ప్రభావతి గారు పదవ తరగతి వరకు చదివినప్పటికీ కూడా చేయి తిరిగిన రచయిత్రిగా ప్రసిద్ధి చెందారు.
1. 1 & 2 సరికానివి 2. 3 & 4 సరైనవి
3. 1 & 3 సరికానివి, 2,4 సరైనవి
4. 1, 4 మాత్రమే సరైనవి.

82. భారత సాయుధ దళాల మొదటి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌గా పనిచేసిన సైనిక వీరుడు బిపిన్ రావత్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?
1. ఉత్తరాఖండ్ 2. ఉత్తరప్రదేశ్
3. మధ్యప్రదేశ్ 4. పంజాబ్

83. సైనికుల యొక్క త్యాగాలను స్మరిస్తూ సైనిక దినోత్సవం ప్రతి సంవత్సరం ఏ తేదీన నిర్వహించడం జరుగుతుంది?
1. జనవరి 15 2. జనవరి 9
3. మార్చి 15 4. మే 14

84. అందముల చిందు తీరు తీయములు గల్గి
ముద్దుగులికెడు నుడికారములను గల్గి
లలిత జాతీయములు గల్గి యలరుచుండు
తేట తేనియా యూట మా తెనుగు మాట
తేట వెన్నెల వెలుగులు తెలుగు నుడులు.... అన్న కవి? ఎవరు?
1. నాళం కృష్ణారావు
2. సురవరం ప్రతాప్ రెడ్డి
3. ఏనుగు లక్ష్మణ కవి
4. రామకృష్ణ పరమహంస

85. ఈ క్రింది వాటిలో సరికాని జతను గుర్తించండి?
1. గరికిపాటి మల్లవధాని – 18వ శతాబ్దం
2. పెరుమాళ్ళ మునెప్ప – 20వ శతాబ్దం
3. గుండ్లపల్లి నర్సమ్మ – 20వ శతాబ్దం
4. మారద వెంకయ్య – 17వ శతాబ్దం

86. తెలుగు కవయిత్రులలో నందిపాటి శేషమాంబ గారు ఒకరు. మరి ఈమె ఏ సంవత్సరంలో మరణించారు?
1. 1940 2. 1945
3. 1942 4. 1943

87. ఈ క్రింది వాటిలో సరైనటువంటి వాక్యాలను గుర్తించండి.
1. 1958వ సంవత్సరంలో నా ఉత్తరదేశ యాత్ర పేరుతో యాత్రా రచన చేసినటువంటి వారు బులుసు వెంకట రమణయ్యగారు.
2. రెండుసార్లు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం పొందారు.
3. చిన్నయ్య సూరి బాల వ్యాకరణానికి అనువాదం రాసారు.
4. గజపతులు నాటి గాథలు, దీప కళికలు ఈయన కథానికలు.
1. 1 & 2 సరైనవి 2. 2 & 3 సరైనవి
3. 3 & 4 సరైనవి. 4. 1&4 సరికానివి

88. క్రింది వాక్యాలలో గీత గీసిన పదానికి సరైన నానార్థాలను గుర్తించండి?
బ్రహ్మనాయుడు సహ పంక్తి భోజనాలు ఏర్పాటు చేసాడు.
1. దిశ, ఆశ్రయం 2. వరుస, సేన
3. చిలుక, పలక 4. చూపు, కప్పు

89. తాజ్‌మహల్ సుందరమైనది, విశాలమైనది ఏ రకమైనటువంటి వాక్యం?
1. సామాన్య 2. సంయుక్త
3. కర్తరి 4. కర్మణి

90. మణిపలమూట శతకం ఎవరికి సంబంధించినది?
1. మాచిరాజు శివరామరాజు
2. కంచర్ల గోపన్న
3. గుండ్లపల్లి నర్సమ్మ
4. కొండూరు వీర రాఘవాచార్యులు

# పశువులను వధించవద్దని పోలీసులకు వినతి




హెడ్ కానిస్టేబుల్ లక్ష్మినాయక్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** బక్రీద్ పండుగ సందర్భంగా హొళగుంద మండలంలో శనివారం ఎక్కడ పశువులను వధించవద్దని ఒక వేళ చేస్తే చర్యలు తీసుకోవాలని విశ్వహిందుపరిషత్,బజరంగ్ దళ్ నాయకులు శుక్రవారం హెడ్ కానిస్టేబుల్ లక్ష్మినాయక్, కానిస్టేబుల్ యుగంధర్‌కు వినతిపత్రం అందించారు.పండుగ పేరిట జంతుబలి చేయడం నేరమన్నారు.మూగజీవులైన గొర్రెలు,మేకలతో పాటు ఆవులు, దూడలను వధిస్తున్నారని పవన్‌కుమార్,రామలింగ, తిక్కస్వామి,మల్లికార్జున,తుంబళం సిద్దప్ప,గాదిలింగ,బోయ సిద్దప్ప,బోయ శీను,శేకన్న,మహదేవ,కార్తీక్‌లు పేర్కొన్నారు. గోహత్య నిషేదం ఉందని విషయాన్ని దృష్టిలోఉంచుకుని నిఘాతో చర్యలు చేపట్టాలని వారు పోలీసులను కోరారు.మండలంలోని ప్రతి గ్రామంలో దృష్టి సారించాలన్నారు.

# గౌరు దంపతులను మర్యాద పూర్వకంగా కలిసిన సిఐ



**కల్లూరు, మేజర్‌న్యూస్ ః**

నగరంలోని 4వ పట్టణ సిఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన విక్రమసింహ శుక్రవారం మాధవి నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు.

# పాణ్యం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా ః ఎమ్మెల్యే గౌరు



ప్రజా వినతులను అందుకుంటున్న ఎమ్మెల్యే

**కల్లూరు, మేజర్‌న్యూస్ ః** పాణ్యం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. శుక్రవారం మాదవి నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రీవెన్స్‌-డే నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నలు మూలల నుండి అర్బన్ వార్డుల నుంచి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలపై ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డికి వినతిపత్రాలు అందచేశారు. ఈ అర్జీలను పరిశీలించిన ఎమ్మెల్యే వెంటనే వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులపై వేధింపులు ఆపాలి

**ః- ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంఘాల నాయకులు డిమాండ్**

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ ః** ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై వేధింపులు ఆపి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబీర్‌బాష, జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలోని నారాయణ, చైతన్య, భాష్యం, కేశవరెడ్డి తదితర పాఠశాలల యాజమాన్యాలు అందులో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై అడ్మిషన్ల పేరుతో తీవ్రంగా వేధింపులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అడ్మిషన్ల కోసం ఇతర సుదూర ప్రాంతాలకు ఉపాధ్యాయులను తీసుకెళ్లి ప్రచారం నిర్వహించి ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేస్తున్నారని మండిపడ్డారు. అడ్మిషన్ల ఫీజులు అధికంగా ఉన్నప్పటికీ ఉపాధ్యాయులకు యాజమాన్యాలు అరకొరగా జీతాలు చెల్లిస్తూ కేవలం రూ.7వేల నుండి రూ.10వేలు మాత్రమే ఇస్తున్నారన్నారు. తక్షణమే జిల్లా విద్యా శాఖ అధికారులు స్పందించి ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై యాజమాన్యాల వేధింపులు ఆపాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, అధిక ఫీజులు అరికట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు చంటి, అఖీల్, కళాకార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్లను ప్రతి ఒక్కరూ సంరక్షించుకోవాలి



మొక్కలు నాటుతున్న దృశ్యం

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడు బంగ్లా మండల పరిధిలోని తాటిపాడు గ్రామంలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వెలుగు ఏపీఎం అంబమ్మ, గ్రామ టీడీపీ నాయకులు కృష్ణారెడ్డిలు సచివాలయం ఎదుట మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెట్లను నాటి సంరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని, పర్యావరణాన్ని పెంపొందించుకోవాలని, చెట్లను నరికి వేస్తే మానవాళి మనుగడ ప్రమాదకరంగా మారుతుందని, చెట్లను నాటి పర్యావరణాన్ని పరిక్షించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది అనీల్, వెలుగు సీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# సంతానం లేని ప్రతి జంటకు 'ఒయాసిస్ ఫెర్టిలిటీ' ఓ వరం

- **ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్**
- **తల్లిదండ్రులు కావాలనుకున్న ప్రతి జంట కలను నెరవేర్చడమే జనని యాత్ర లక్ష్యం**
- **కర్నూలు ఒయాసిస్ ఫెర్టిలిటీ క్లినికల్ హెడ్ డాక్టర్ విజయలక్ష్మి వెల్లడి**
- **ఆదోనిలో నిర్వహించిన ఒయాసిస్ జనని యాత్రకు విశేష స్పందన**



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, డాక్టర్ విజయలక్ష్మిలు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** పిల్లలు లేని లక్షలాది దంపతులను ఎంతో కలవరానికి గురి చేస్తున్న సమస్య 'సంతాన లేమి' సమస్య.. పండంటి బిడ్డకు జన్మనిచ్చేందుకు సంతానం లేని ప్రతి జంటకు కర్నూలులోని ఒయాసిస్ ఫెర్టిలిటీ ఒక వరంలాంటిది అని ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ అన్నారు. శుక్రవారం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎదురుగా ఉన్న మైదానంలో ఒయాసిస్ ఫెర్టిలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జనని యాత్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ పెళ్లిళ్లు అయ్యి ఏళ్లు గడుస్తున్నా సంతానం లేక ఎంతోమంది జంటలు తల్లడిల్లి పోతున్నారని పేర్కొన్నారు. ఇదివరకు ప్రతి 10 మందిలోఒక్కరికి సంతానం ఉండేది కాదు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి 5 మంది లో ఒకరికి సంతానం లేదని ఆయన గుర్తు చేశారు.దీంతో మనదేశంలో వృద్ధుల సంఖ్య పెరిగిపోయి యువతరం సంఖ్య తగ్గే ప్రమాదం లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆలస్యపు పెళ్లిళ్లు, జీవనశైలికి తోడు ఆహారపు అలవాట్లు, మద్యం, ధూమపానం వంటి చెడు అలవాట్లే యువతలో సంతాన లేమి సమస్యకుప్రధానకారణమనిస్పష్టం చేశారు. అంతేకాకుండా లాప్టాప్, మొబైల్ ఫోన్ల వల్ల వెలువడేరేడియేషన్లతో యువతీ యువకుల్లో అండాలు, వీర్యకణాలు నిర్వీర్యమైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంతాన లేమికి కేవలంమహిళలు మాత్రమే కారణం కాదని, స్త్రీ పురుషులు ఇద్దరికీ సమాన బాధ్యత ఉంటుందన్నారు. కేవలం ఆడవారిని మాత్రమే నిందించడంలో అర్థం లేదన్నారు. సంతాన సాఫల్యం కోసం ఒయాసిస్ ఫెర్టిలిటీ వారు ఆదోని ప్రాంత ప్రజలకుసలహాలు, రక్త పరీక్షలు ఉచితంగా చేయడం ఎంతో హర్షనీయమన్నారు. కర్నూలులోని ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్‌ను డాక్టర్ విజయలక్ష్మి విజయవంతంగా నిర్వహిస్తున్నారని డాక్టర్ మధుసూదన్ ఈ సందర్భంగా ఆమెకు అభినందనలు తెలిపారు. అనంతరం కర్నూలు ఒయాసిస్ ఫెర్టిలిటీ క్లినికల్ హెడ్ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడారు. తల్లిదండ్రులు కావాలనుకున్న ప్రతి జంట కలను నెరవేర్చడమే ఒయాసిస్ ఫెర్టిలిటీజననియాత్ర ప్రధాన లక్ష్యమన్నారు. ఆదోనిలో జనని యాత్ర నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ బస్సు యాత్ర వల్ల జంటలకు సంతాన లేమికి గల కారణాలను తెలుసుకుని వాటికి సరైన వైద్య పరిష్కారాలను చూపడమే ప్రధాన సంకల్పమన్నారు. యువత జీవనశైలి, చెడు అలవాట్లు,పెస్టిసైడ్స్‌వాడకం పెరిగిపోవడం, లేట్ వయస్సు పెళ్లిళ్లు ఇవన్నీ పిల్లలు పుట్టకపోవడానికి ప్రధాన కారణాలుగా తెలిపారు. సంతానంకోసందంపతులు ఇంతకుముందు పెద్ద పెద్దనగరాలకు వెళ్లాల్సి ఉండేదన్నారు. అయితే ప్రస్తుతం మన కర్నూలులోనే ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్ అందుబాటులోకి రావడం ఆనందదాయకమన్నారు. సంతాన సాఫల్య చికిత్సలో మాకంటూ అంకితభావం, అనుభవం కలిగిన వైద్యుల బృందం ఉంది. మాతృత్వం కోసం మమ్మల్ని సంప్రదించే ప్రతి వ్యక్తినీ మేం ప్రత్యేకంగానే పరిగణిస్తామని, ప్రతి సమస్యనూ వారి అవసరాలకు అనుగుణమైన ఆధునాతన వైద్య విధానాన్ని సిద్ధం చేస్తామని డాక్టర్ విజయలక్ష్మి వెల్లడించారు. బిడ్డకు తల్లి లేదా తండ్రి కావాలనుకున్న ప్రతి జంట ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో 2.4 శాతం ఉన్న సంతానోత్పత్తి ప్రస్తుతం 1.5 నుంచి 2 శాతానికి తగ్గిపోవడం వల్ల దేశ అభివృద్ధి కుంటుపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ఇద్దరు లేక ముగ్గురికి జన్మనివ్వాలని డాక్టర్ విజయలక్ష్మి పిలుపునిచ్చారు. ఆదోనిలో చేపట్టిన జనని యాత్రకు విశేష స్పందన లభించింది. 100 మందికి పైగా పాల్గొన్న జంటలకు సలహాలు, ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు.

# మతసామరస్యాన్ని పాటించండి

**బనగానపల్లె, మేజర్ న్యూస్ :** మత సమరశాన్ని పాటించి బక్రీద్ పండుగను జరుపుకోవాలని బనగానపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. బక్రీద్ సందర్భంగా బనగానపల్లి పోలీస్ స్టేషన్లో ముస్లిం మత పెద్దలతో, బక్రీద్ పండుగను సామరస్యంగా మంచి వాతావరణంలో జరుపుకోవాలని అందరికీ సూచించడం జరిగింది. హిందూ, ముస్లిం పెద్దలు మరియు ఇతర మతస్తులు అందరు కూడా మత సామరస్యాన్ని పాటించి బనగానపల్లి టౌన్‌లో శాంతి భద్రతలను కాపాడాలని పోలీస్ శాఖ తరుపున అందరికీ సూచించడం జరిగింది. ముస్లిం సోదరులందరికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లి ఎస్సై జగ్గిరెడ్డి ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



మత పెద్దలతో సమావేశమైన సీఐ ప్రవీణ్ కుమార్

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**– సబ్ డివిజనల్ కోఆపరేటీవ్ ఆఫీసర్ కె శ్రీనివాసులు**



మొక్కలు నాటి నీరు పోస్తున్న దృశ్యం

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటి వాటి సంరక్షణను చేపట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సబ్ డివిజనల్ కోఆపరేటీవ్ ఆఫీసర్ కె శ్రీనివాసులు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5వ తేదీ సందర్భంగా జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని 80-బన్నూరు సొసైటీ ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సొసైటీ డీఈవో చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి సబ్ డివిజనల్ కోఆపరేటీవ్ ఆఫీసర్ కె శ్రీనివాసులు, 80-బన్నూరు సొసైటీ చైర్మన్, మేనేజర్ కె.వెంకటరమణలు ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో కోటి మొక్కలు నాటారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునివ్వడంతో సొసైటీ ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వారు అన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ ప్రధానమైనదని అన్నారు. పర్యావరణం బాగుండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, మొక్కలు ఎక్కువగా ఉంటేనే మనుషులు కూడా ఆరోగ్యంగా ఉంటారని, మొక్కల నుంచి మనకు కావాల్సిన ఆక్సీజన్‌ను అందిస్తాయని, మనం చెట్లను పెంచడం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ఆక్సీజన్‌ను పెట్టుకొని తిరిగే పరిస్థితి వస్తుందని వారు అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నందికోట్కూరు బ్యాంక్ సూపర్‌వైజర్ చక్రపాణిరెడ్డి, మండల వ్యవసాయాధికారి కృష్ణారెడ్డి, నందికోట్కూరు నియోజకవర్గం బ్రాంచ్ పరిధిలోని సొసైటీ సీఈవోలు రబ్బాని, బ్రాహ్మణకోట్కూరు సీఈవో, మిడుతూరు సొసైటీ సీఈవో, సిబ్బంది శివమోహన్, హరి, మహేష్, అనీల్, పాల్గొన్నారు.

గొప్ప గుణాలను పెంపొందించే

# పండుగ బక్రీద్

**ః-ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎంపి నాగరాజు**

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్ ః** బక్రీద్ పండుగ భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తుందని ఎంపి బస్తిపాటి నాగరాజు అన్నారు. జిల్లాలోని ముస్లిం సోదరులకు ఎంపి బస్తిపాటి నాగరాజు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను కుటుంబ సభ్యుల మద్య ఆనందంగా జరుపుకోవాలని, అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు.



# త్యాగనీరతికి ప్రతీక బక్రీద్ పండుగ

**ః– ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి టీజీ భరత్**


మంత్రి టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను జరుపుకుంటారని రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో ఉన్న ముస్లిం సోదరులు, వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం మంత్రి టీజీ భరత్ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింల ఆరాధ్య గ్రంథం దివ్య ఖురాన్ ప్రకారం సమాజంలో పేరుకుపోతున్న రుగ్మతల నుంచి మానవాళిని జాగృతపరుస్తూ సన్మార్గంలో నడిపించేందుకు అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్ అన్నారు. ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకునే బక్రీద్ పండుగ దాన గుణానికి, త్యాగానికి ప్రతీక అని తెలిపారు. ముస్లిం సోదర,సోదరీమణులు అత్యంత పవిత్రంగా భావించే హజ్ యాత్ర కూడా ప్రారంభమయ్యే ఈ శుభ దినాలలో ఆ భగవంతుడు అందరిని చల్లగా చూడాలని మనసారా కోరుకుంటున్నానన్నారు. కుటుంబ సభ్యులతో సంతోషంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

# బక్రీద్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి

**ః– ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ రంజిత్ బాషా**


కలెక్టర్ పి రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ముస్లిం సోదర,సోదరీమణులు బక్రీద్ పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అన్నారు. శనివారం బక్రీద్ పండుగను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా శుక్రవారం ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే పండుగ బక్రీద్ పండుగ అని ముస్లింలందరు ఈ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని అందరు సుఖసంతోషాలతో ఆనందంగా పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికి ఎల్లప్పుడు ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## బక్రీద్ పండుగను

# ప్రశాంతంగా జరుపుకోవాలి

**ః– ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :**


మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. నేడు (శనివారం) బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ముస్లిం సోదరులు, పోలీస్ సిబ్బందికి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ అందరి జీవితాల్లో ఆనందోత్సహాలు నింపాలని, అల్లాహ్ అందరిని ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ మళ్లింపు, పోలీస్ బందోబస్తు ఏర్పాట్లపై పోలీసు అధికారులు గట్టి భద్రత చర్యలు చేపట్టాలని తెలియజేశారు. పుకార్లు, వదంతులను నమ్మకూడదని, ఏ చిన్న సమస్య ఉన్నా 100కు డయల్ చేయాలని లేదా స్థానిక పోలీసులకు తెలియజేయాలన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

**– పరిశ్రమలకు వివిధ రాయితీల కింద 16 యూనిట్‌లకు రూ.31.85 లక్షలు మంజూరు – జిల్లా కలెక్టర్ రాజకుమారి**


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పారిశ్రామిక, ఎగుమతి ప్రమోషన్ కమిటీ (డీఈపీసీ ) సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నుంచి అందిన దరఖాస్తులకు త్వరిత గతిన అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లాలో గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు కోరుతూ 65 దరఖాస్తులు అందగా సింగిల్ డిస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 53 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరిశీలనలో ఉన్న 12 దరఖాస్తులను నిర్ణీత కాల వ్యవధిలోగా తగిన పరిష్కారం అందించాలని పర్యావరణ, ఫ్యాక్టరీస్ శాఖల అధికారులను ఆదేశించారు. పరిశ్రమలకు ప్రోత్సాహకంగా పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ, విద్యుత్, సేల్ టాక్స్, తదితర రైతుల కింద జిల్లాలో ఉత్పాదన సేవా రంగంలోని 16 యూనిట్లకు రూ.31.85 లక్షల రాయితీ ప్రయోజనాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి నుంచి పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపనపై అవగాహన పెంపొందించాలన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం జవహర్‌బాబు, ఎల్‌డీఎం రవీందర్ కుమార్, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజమహేంద్రనాద్, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్‌రెడ్డి, రవాణా శాఖ అధికారులు, వివిధ పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల జలావయానికి నిలిచిపోయిన వరద నీరు



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయానికి వరద నీటి ప్రవాహం తగ్గింది.డ్యామ్ పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు,నీటి నిల్వ సామర్థ్యం 215.807 టీఎం సీలు కాగా శుక్రవారం ఉదయం 6 గంటల సమయానికి డ్యామ్ నీటిమట్టం 835.30 అడుగులకు చేరుకుంది.ఇదే సమయానికి జూరాల ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి ద్వారా 9,440 క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది.ప్రస్తుతం జలాశయంలో 55.4618 టీఎంసీల నీరు నిల్వగా నమోదైంది.అయితే సాయంత్రం 6 గంటల సమయానికి డ్యాంకు వరదనీరు ఆగిపోయింది.

**రెండు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి :** శ్రీశైలం ప్రాజెక్టు కుడిగట్టు,ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి చేపడుతున్నారు.ఇందుకోసం గడచిన 24 గంటల వ్యవధిలో శ్రీశైలం రిజర్వాయర్ నుండి ఆంధ్ర పరిధిలోని కుడిగట్టు జల విద్యుత్ కేంద్రానికి 3,586 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 1.739 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి చేశారు.అలాగే తెలంగాణ రాష్ట్ర పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రానికి 7,075 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 3.181 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి చేశారు.ఉత్పాదన అనంతరం ఆ నీటిని నాగార్జునసాగర్ కు విడుదల చేశారు.

# బక్రీద్ శాంతి, త్యాగానికి ప్రతీక ..మంత్రి ఫరూక్

**– రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్**


ఈద్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి ఫరూక్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** బక్రీద్ పర్వదినం శాంతికి, త్యాగానికి ప్రతీక అని, అందరూ సోదర భావంతో పర్వదినాన్ని జరుపుకోవాలని రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్ అన్నారు. శుక్రవారం బక్రీద్ పండుగను పురష్కరించుకొని నంద్యాలలోని ఈద్గాలలో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రేపు ఉదయం బక్రీద్ పర్వదినాన్ని ముస్లింలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. నంద్యాల భీమవరం రోడ్డులోని ఆల్ పురఖాన్ ఈద్గా వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈద్ నమాజ్ కోసం పెద్ద సంఖ్యలో ముస్లీంలు ఈద్‌లకు చేరుకుంటారని, ఈ నేపథ్యంలో ఎరికీ ఏలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం వంటి అంశాల్లో ఎటువంటి లోపం లేకుండా చూడాలని ఈద్ కమిటీలతో పాటు సంబంధిత అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో పర్వదినాన్ని జరుపుకోవాలని, రాష్ట్రం అభివృద్ధి, ఐక్యత వైపు పయనించాలని ప్రతి ఒక్కరూ ప్రార్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఈద్ కమిటీ సభ్యులు, ముస్లిం పెద్దలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# రాజకీయ కక్ష్యతోనే రమేష్ నాయుడు హత్య

**ః– భారీగా పోలీస్ పికెటింగ్**


ఎస్పీతో మాట్లాడుతున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఓర్వకల్లు మండలం మీదివేముల గ్రామంలో గురువారం రాత్రి జరిగిన రమేష్ నాయుడు హత్య రాజకీయ కక్ష్యతోనే జరిగిందని అతని భార్య లక్ష్మీదేవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైసిపి మాజీ ఎంపిటిసి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ప్రధాన అనుచరుడు, మార్కెట్ యార్డు ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి సన్నిహితుడు రమేష్ నాయుడు పార్టీలో చురుగ్గా పాల్గొనడంతో పాటు మండలంలో మంచి పట్టు ఉండడంతో అదే గ్రామానికి చెందిన తన ప్రత్యర్థులు టిడిపికి చెందిన రామాంజనేయులు, అతని కుటుంబ సభ్యులు కక్ష్యకట్టి గురువారం రాత్రి కర్నూలు నుండి మీదివేములకు బైక్‌పై వస్తుండగా నన్నూరు–మీదివేముల మధ్యలో కాపు కాసి బండరాళ్లతో మోది హతమార్చారని వాపోయింది. స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు మృతదేహం వద్ద బోరున విలపించారు. హత్య జరిగిన వెంటనే కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబు, ఓర్వకల్లు ఎస్ఐ సునీల్ కుమార్‌లు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం శవాన్ని బంధువులకు అప్పగించారు. పోలీసుల సమక్షంలో రమేష్ నాయుడు అంత్యక్రియలు జరిగాయి. గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ గురువారం రాత్రి నుండి పోలీస్ పికెటింగ్ నిర్వహిస్తున్నామని ఎస్ఐ సునీల్ కుమార్ తెలిపారు. మృతుడి భార్య లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, నింధితులను త్వరలోనే పట్టుకుంటామని ఆయన తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎస్పి విక్రాంత్ పాటిల్, కర్నూలు డిఎస్పీ శ్రీనివాసాచారిలు పరామర్శించి హత్యకు గల కారణాలపై ఆరాతీశారు.



గ్రామంలో పోలీస్ పికెటింగ్ నిర్వహిస్తున్న పోలీసులు